

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com
అక్షర
# రాజముద్ర
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
AKSHARA RAJAMUDHRA
RNI No: TELTEL/2024/86684

విలేకరులు కావలెను
'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.
సంప్రదించాల్సిన చిరునామా..
సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 20.05.2026 | సంపుటి: 3 | సంచిక: 108 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | WEDNESDAY | 20.05.2026 | VOLUME : 3 | ISSUE : 108 | PAGES: 8 | COST: 2/- |

## సామజిక మాధ్యమాలపై పై సాక్‌ఐ

### తెలంగాణ పోలీస్ ఏఐ మానిటరింగ్

- ఇక విద్వేషపూరిత పోస్టులతో జాగర్త
- తప్పుడు ప్రచారాలపై డేగకన్ను
- నేర విశ్లేషణకు సాంకేతిక వినియోగం




**తెలంగా బ్యూరో, మే19:** తెలంగాణ పోలీసులు సామాజిక మీడియాలో పెరుగుతున్న విద్వేష పూరిత ప్రచారాలను అరికట్టేందుకు సాంకేతికను వాడుతున్నారు. సామజిక మాధ్యమాలలో విచ్చలవిడి

మిగతా 3వ పేజీలో..

## 'పాలమూరు' 90 శాతం పూర్తయిందనేది అబద్ధం

- బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్ తీవ్ర ఆగ్రహం
- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష
- 15 రోజుల్లో మరో పూర్తి స్థాయి సమావేశం నిర్వహణ

**హైదరాబాద్, మే19(రాజముద్ర న్యూస్):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో పాలమూరు

మిగతా 2వ పేజీలో..





## పాలమూరు ప్రాజెక్టులపై సీఎం ఫోకస్



మిగతా 2 లో

- భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు.. పనుల్లో జాప్యం సహించబోమన్న రేవంత్ రెడ్డి
- పెండింగ్ బిల్లుల చెల్లింపులకు హామీ
- రైతులకు సమయానికి పరిహారం అందించాలని సూచనలు

**హైదరాబాద్, మే19 (రాజముద్ర న్యూస్) :** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేస్తూ, ఎలాంటి జాప్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలమూరు ప్రాంత అభివృద్ధిలో

మిగతా 3వ పేజీలో..

## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘన ఏర్పాట్లు

పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహణకు అధికారులకు ఆదేశాలు
గన్‌పార్క్‌లో అమరవీరులకు సీఎం నివాళులు
ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి
ఈ నెల 25 నుంచి సంయుక్త రిహార్సల్స్ నిర్వహణ

2



## జలమండలిలో భారీ అవినీతి బట్టబయలు

- వాటర్ బోర్డ్ జీఎం ఇళ్లపై ఏసీబీ దాడులు
- రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం
- ఆస్తుల విలువ రూ.100 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా

3



## శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

సుస్థిర పట్టణాభివృద్ధి, సర్క్యులర్ ఎకానమి దిశగా చర్యలు
బయో ఎరువులు, విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం
స్వచ్ఛ భారత్ మిషన్ జాతీయ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

2

## నిరుద్యోగులకు మరో అవకాశం

- ప్రభుత్వ ఉద్యోగాల గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు
- ఏడాది పాటు అన్ని సాధారణ నియామకాల నోటిఫికేషన్లకు వర్తింపు

2





## రైతు నేస్తంలో భూసారంపై దృష్టి

- పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం వాడకంపై అవగాహన
- సబ్సిడీతో రైతులకు ప్రభుత్వం చేయూత
- భూసార పరిరక్షణపై మంత్రి తుమ్మల సూచనలు

2

## సినిమా అవకాశం పేరుతో మోసం



- యువతిపై ఇద్దరు యువకుల అత్యాచారం
- షూటింగ్ ఉందంటూ గదికి తీసుకెళ్లి దారుణం
- నిందితుల కోసం గాలిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

3

- హైదరాబాద్, మే19(రాజముద్ర న్యూస్)



## మరో ఐదు రోజుల పాటు హీట్ వేవ్

- తెలంగాణలో మండుతున్న ఎండలు
- పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ
- ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటే అవకాశం

**హైదరాబాద్, మే 19(రాజముద్ర న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. మండుతున్న ఎండలు, వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా హీట్ వేవ్ పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్

మిగతా 2వ పేజీలో..



## న్యాయవ్యవస్థపై దుష్ప్రచారం సహించం

- బండి భగీరథ్ కేసు వ్యవహారంలో మరో సిట్ ఏర్పాటు

2

# నిరుద్యోగులకు మరో అవకాశం

- **ప్రభుత్వ ఉద్యోగాల గరిష్ఠ వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు**
- **ఏడాది పాటు అన్ని సాధారణ నియామకాల నోటిఫికేషన్లకు వర్తింపు**
- **ఉద్యోగాల భర్తీ ఆలస్యంతో నష్టపోయిన అభ్యర్థులకు ఊరట**

**హైదరాబాద్, మే 19**

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల్లో గరిష్ఠ వయోపరిమితిని 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సడలింపు వచ్చే ఏడాది వరకు విడుదలయ్యే అన్ని సాధారణ ఉద్యోగ నోటిఫికేషన్లకు వర్తిస్తుందని ప్రభుత్వం వెల్లడించింది.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత వివిధ కారణాలతో ఉద్యోగాల భర్తీ ప్రక్రియల్లో జాప్యం చోటుచేసుకోవడంతో అనేక మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయి అవకాశాలు కోల్పోయారు. కరోనా ప్రభావం, నోటిఫికేషన్ల ఆలస్యం కూడా నిరుద్యోగులపై తీవ్ర ప్రభావం చూపిన అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.
నిరుద్యోగ యువత నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వినతులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. కొత్త నిర్ణయంతో ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు మళ్లీ అవకాశం లభించనుంది. ముఖ్యంగా చాలా కాలంగా నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో ఈ ప్రకటన ఆనందాన్ని నింపింది.రాష్ట్రంలోని వివిధ నియామక సంస్థలు విడుదల చేసే సాధారణ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు ఈ వయో సడలింపు వర్తించనుంది. అయితే శారీరక దారుఢ్యం కీలకంగా ఉండే యూనిఫాం సర్వీసులకు ఈ పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. పోలీస్, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖల ఉద్యోగాలకు ప్రస్తుతం అమల్లో ఉన్న వయోపరిమితి నిబంధనలే కొనసాగనున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో వయోపరిమితి కారణంగా అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు మరోసారి పోటీ చేసే అవకాశం దక్కనుంది. ఉద్యోగ నియామకాల ప్రక్రియపై కూడా ఈ నిర్ణయం ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# మరో ఐదు రోజుల పాటు హీట్ వేవ్

**మొదటిపేజీ తరువాయి**

వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేయగా, మిగిలిన ప్రాంతాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. అత్యవసర పరిస్థితులు తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావొద్దని ప్రజలకు సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.
రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కూడా ఎండల ప్రభావం అధికంగానే కొనసాగుతోంది. ఆరెంజ్ అలెర్ట్ అమల్లో ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రేపటి నుంచి పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశముందని, నల్గొండ జిల్లాలో కూడా రెడ్ అలెర్ట్ అమలు చేసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.
పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. మధ్యాహ్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా ఉండటం, తరచూ నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.
ఎండల తీవ్రతతో రహదారులపై రాకపోకలు తగ్గిపోయాయి. విద్యుత్ వినియోగం భారీగా పెరగడంతో సరఫరాపై ఒత్తిడి పెరుగుతోంది. రైతులు, కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.
రాబోయే ఐదు రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుండటంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

# రైతు నేస్తంలో భూసారంపై దృష్టి

**హైదరాబాద్, 19 మే**



రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చేరవేయడంతో పాటు భూసార ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన "రైతు నేస్తం" తొంభై రెండో ఎపిసోడ్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపర్చే అంశాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి ఆరు వందల వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యంతో రైతులు, వ్యవసాయ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు, జిప్సం ఎరువులను పంపిణీ చేశారు.
భూసార పరిరక్షణలో పచ్చిరొట్ట పంటలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. భూమిలో సేంద్రియ కర్బనాన్ని పెంచడంలో, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంలో జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పంటలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులకు ఈ విత్తనాలను యాభై శాతం సబ్సిడీపై అందిస్తున్నట్లు వివరించారు. గత వానాకాలంలో ఒక లక్షా ఎనభై తొమ్మిది వేల మంది రైతులకు అరవై ఒకటి కోట్లకు పైగా సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. దీని ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది మరింత విస్తృత స్థాయిలో పంపిణీ చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.
రాష్ట్రంలోని క్షార ప్రభావిత భూముల పునరుద్ధరణ కోసం తొంభై శాతం సబ్సిడీపై జిప్సం ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు జిల్లాల్లో వేల మెట్రిక్ టన్నుల జిప్సం అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. రైతులు వీటిని వినియోగించుకుని నేల నాణ్యతను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమం చివర్లో రైతులు అడిగిన సాగు సంబంధిత సందేహాలకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సమాధానాలు ఇచ్చారు. రైతులకు క్షేత్రస్థాయిలో మరింత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు మంత్రి ఆదేశించారు.

# శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

**న్యూఢిల్లీ, మే 19:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ విజన్2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని, కోర్ అర్బన్ రీజియన్, పెరి అర్బన్ రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా పట్టణ పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అధ్యక్షతన మంగళవారం ప్రారంభమైన రెండు రోజుల స్వచ్ఛ భారత్ మిషన్‌అర్బన్ 2.0 జాతీయ సమీక్ష సమావేశానికి రాష్ట్రం తరపున ఉప ముఖ్యమంత్రి భట్టి హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింట చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్, పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలు, సుస్థిర పట్టణాభివృద్ధి చర్యలు, స్వచ్ఛత కార్యక్రమాలు, సర్క్యులర్ ఎకానమీ దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఇకపై కేవలం చెత్త సేకరణకే పరిమితం కాదని, అది వాతావరణ మార్పులకు ప్రతిస్పందన, పర్యావరణ సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ, ఉపాధి కల్పన, ఆర్థిక ఉత్పాదకతలతో నేరుగా అనుసంధానమై ఉందని భట్టి పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు2026 దేశంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలో కీలక మార్పుకు దారితీస్తున్నాయని తెలిపారు. కొత్త నిబంధనలు సంప్రదాయ చెత్త సేకరణ, డంపింగ్ విధానాలకే పరిమితం కాకుండా 4వే సోర్స్ సెగ్రిగేషన్, వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్, పాత డంప్ యార్డుల శాస్త్రీయ శుద్ధి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, సర్క్యులర్ ఎకానమీ, వార్డు స్థాయి బాధ్యత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. నిబంధనలు అమలులోకి రాకముందే తమ రాష్ట్రం ఈ దిశగా పలు చర్యలు ప్రారంభించిందని వివరించారు. రాష్ట్రంలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో దాదాపు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టే ప్రక్రియను ప్రభుత్వం చేపడుతోందన్నారు. ఈ ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా మున్సిపల్ కార్యకలాపాల్లో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతోపాటు, శుభ్రమైన రవాణా విధానానికి మార్గం సుగమం అవుతుందన్నారు. వీటిని 4వే సోర్స్ సెగ్రిగేషన్‌కు అనుగుణంగా విభజిత చెత్త నిల్వ స్థలాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఇంటింట చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వికేంద్రీకృత, పంపిణీ ఆధారిత వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తడి చెత్తను ఉత్పత్తి అయిన ప్రాంతాల సమీపంలోనే ప్రాసెస్ చేయడం, పొడి చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థల్లోకి తీసుకురావడం, ల్యాండ్‌ఫిల్ ప్రాంతాలకు కనిష్ఠ వ్యర్థాలు మాత్రమే చేరేలా చేయడం ప్రభుత్వ విధానమని వివరించారు. తడి చెత్తను నగరాల్లో దూర ప్రాంతాలకు తరలించడం వ్యయభారంతో కూడుకున్నదిగా ఉండటమే కాక పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా కూడా సుస్థిర విధానం కాదని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అందుకే వికేంద్రీకృత తడి చెత్త ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా స్థానిక స్థాయిలోనే వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దీని వల్ల వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లకు వెళ్లే ఆర్డీఎఫ్ నాణ్యత కూడా మెరుగుపడుతుందని వివరించారు. పాత డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన అంశమని, హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ డంప్ యార్డ్ విషయంలో ఐఐటీ బాంబే సాంకేతిక సహకారం, సలహా సేవలను పొందుతున్నట్లు తెలిపారు. దీని లక్ష్యం మొక్కుబడి చర్యలకే పరిమితం కాకుండా దీర్ఘకాలిక పర్యావరణ నిర్వహణ వ్యూహాన్ని రూపొందించడం, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అలాగే ఆటోనగర్ డంప్ సైట్‌లో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 22 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని మళ్లీ డంపింగ్ కోసం కాక భవిష్యత్తులో పార్కులు, క్రీడా సదుపాయాలు, ప్రజా వినియోగ మౌలిక సదుపాయాలుగా అభివృద్ధి చేసే దిశగా తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. డంప్ యార్డులను అభివృద్ధి కేంద్రాలుగా మార్చడమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కింద పట్టణ స్థానిక సంస్థలు, జిల్లా యంత్రాంగాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**సమ్మిళిత అభివృద్ధికి దోహదపడే కార్యాచరణలో భాగం**

గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల తొలగింపు, రెండు వార్డుల్లో స్వచ్ఛ ఆటోలకు క్యూఆర్ ఆధారిత పర్యవేక్షణ పైలట్ ప్రాజెక్టు, 1000.72 మెట్రిక్ టన్నుల నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల తొలగింపు, ప్రజా ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు, పాత చెత్త తొలగింపు, నగరవ్యాప్తంగా ఈవేస్ట్ సేకరణ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమాలు విడివిడిగా చేపట్టిన పారిశుధ్య చర్యలు కాదని, తెలంగాణ విజన్2047కు అనుగుణంగా పట్టణాల సమ్మిళిత అభివృద్ధికి దోహదపడే సమగ్ర కార్యాచరణలో భాగమని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జపాన్ దేశంలోని కిటాక్యుషు నగర అభివృద్ధి మోడల్ ఆధారంగా బండరావిర్యాల, సిద్ధాపూర్ ప్రాంతాల్లో ప్రతిపాదించిన ఎకో టౌన్ తెలంగాణ సర్క్యులర్ ఎకానమీ ప్రయాణంలో ముఖ్యమైన ముందడుగని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను 3035 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్య సాధనలో రాష్ట్రం తన 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సహా జాతీయ పరిశుభ్రత, పట్టణ పారిశుధ్య ర్యాంకింగ్స్‌లో రాష్ట్రం నిరంతరం మెరుగైన ప్రదర్శన కనబరుస్తోందని, ఇది పౌరులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక సంస్థలు, ప్రభుత్వం కలిసి చేస్తున్న కృషికి నిదర్శనమని తెలిపారు. పరిశుభ్రత అనేది కేవలం నగరాల రూపురేఖలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, అది ప్రజారోగ్యం, మానవ గౌరవం, జీవన ప్రమాణాలతో ముడిపడి ఉందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. మహాత్మా గాంధీ భావజాలానికి అనుగుణంగా స్వచ్ఛతను ప్రజా జీవితంలో కీలక విలువగా భావిస్తూ తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. పరిశుభ్రత ప్రజల జీవనశైలిలో భాగం కావాలంటే చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జపాన్ తరహాలో మొదటి తరగతి నుంచే పాఠశాలల్లో పరిశుభ్రత, వ్యర్థాల వేర్పాటు, పర్యావరణ బాధ్యత వంటి అంశాలను ఆచరణాత్మకంగా బోధించే అంశాన్ని అన్ని రాష్ట్రాలు పరిశీలించాలని సూచించారు. వ్యర్థాల నుంచి విద్యుత్, రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ ప్రాజెక్టుల అమలుకు రాష్ట్రాలకు కేంద్రం తగిన ఆర్థిక సహకారం అందించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ రంగంలో ఆధునిక మౌలిక సదుపాయాలు, శాస్త్రీయ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ అందించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించాలన్నారు. సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు, కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ కటికితల, స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్ రూపా మిశ్రా, సంబంధిత కేంద్ర అధికారులు, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి కార్యదర్శి మానిక్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తోపాటు వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘన ఏర్పాట్లు

**హైదరాబాద్, మే19:**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించనున్నట్లు వికాస్‌రాజ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ కార్యక్రమాల్లో పాల్గొంటారని వెల్లడించారు.పరేడ్ గ్రౌండ్, గన్‌పార్క్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించి సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాల్లో బందోబస్తు కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేశారు. పరేడ్ గ్రౌండ్‌కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ రూట్ మ్యాప్ సిద్ధం చేసి నగర ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.వాటర్‌ప్రూఫ్ షామియానాలు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం పరిసరాల్లో పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా కళాకారులతో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖకు సూచించారు. నగరంలోని అసెంబ్లీ, సచివాలయం, చార్మినార్, ప్రజాభవన్ సహా ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు.వేడుకలను విస్తృతంగా ప్రజలకు చేరవేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ స్పెషల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 25 నుంచి పరేడ్ గ్రౌండ్ వద్ద అన్ని శాఖలు సంయుక్తంగా రిహార్సల్స్ నిర్వహించాలని వికాస్‌రాజ్ సూచించారు.సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు నవీన్ మిట్టల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, కార్యదర్శి రఘునందన్ రావు, డీజీపీ మహేశ్ భగవత్, ఏడీజీ విజయ్‌కుమార్, టీజీ జెన్కో సీఎండీ హరీశ్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డి, జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## 'పాలమూరు' 90 శాతం
# పూర్తయిందనేది అబద్ధం

**మొదటిపేజీ తరువాయి**



ప్రాంతానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులు, పనుల పురోగతిపై మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు.
సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ ప్రాజెక్టుల విషయంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని గత పాలకులు చెప్పడం పచ్చి అబద్ధమని తీవ్రంగా విమర్శించారు.
ప్రాజెక్టు డిజైన్‌ను జూరాల నుంచి శ్రీశైలం వైపు మార్చడం వల్ల పాలమూరు ప్రాంతానికి తీవ్ర నష్టం జరిగిందని మంత్రి ఆరోపించారు. కనీసం భూసేకరణ కూడా పూర్తి చేయకుండానే కేవలం కాల్వల కోసం టెండర్లు పిలిచి కాలయాపన చేశారని మండిపడ్డారు. ప్రాజెక్టు పనుల విషయంలో గత ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించిందని అన్నారు.
ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతి, మిగిలి ఉన్న పనుల షెడ్యూల్‌తో కూడిన సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో పాలమూరు ప్రాజెక్టులపై మరోసారి పూర్తి స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.
జూరాల ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడిక సమస్య పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువుల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వానాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేసేలా కార్యాచరణ అమలు చేయాలని ఆదేశించారు.

# న్యాయవ్యవస్థపై దుష్ప్రచారం సహించం

- **బండి భగీరథ్ కేసు వ్యవహారంలో మరో సిట్ ఏర్పాటు**
- **హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు**
- **జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు**

**హైదరాబాద్, మే 19**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు సంబంధించిన పోక్సో కేసు వ్యవహారం తెలంగాణలో మరోసారి రాజకీయ, న్యాయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ కేసు విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మాధవి దేవిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో వైరల్ అయిన అనుచిత పోస్టులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసింది.
జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేయనుంది. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా జరిగిన దుష్ప్రచారం వెనుక ఉన్న అసలు వ్యక్తులు, ఐటీ సెల్స్, సోషల్ మీడియా ఖాతాలపై లోతైన విచారణ చేపట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.
బండి భగీరథ్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ మాధవి దేవిని ఉద్దేశించి కొన్ని సోషల్ మీడియా వేదికల్లో అభ్యంతరకర పోస్టులు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె బెయిల్ మంజూరు చేస్తే ప్రతిఫలంగా ఆమె కుటుంబ సభ్యులకు పదవులు ఇస్తారంటూ అసత్య ఆరోపణలు చేస్తూ పోస్టులు వైరల్ కావడం న్యాయ వర్గాల్లో ఆందోళన కలిగించింది.
ఈ ప్రచారంపై విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. చట్టపరమైన విధుల్లో ఉన్న న్యాయమూర్తులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలు జరగడం బాధాకరమని వ్యాఖ్యానించినట్లు సమాచారం. తెలంగాణ న్యాయమూర్తుల సంఘం కూడా ఈ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.
ఈ ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న దామోదర్‌ను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరికొందరిపై కూడా కేసులు నమోదు చేసినట్లు సమాచారం. సోషల్ మీడియాలో పోస్టులు ఎవరు రూపొందించారు, వాటిని ఎవరు వ్యాప్తి చేశారు, దీనికి వెనుక ఉన్న వ్యవస్థ ఏంటి అన్న అంశాలపై సిట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.
న్యాయవ్యవస్థపై దుష్ప్రచారం, వ్యక్తిగత దాడులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవడంతో ఈ కేసు రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సిట్ దర్యాప్తుతో ఈ వ్యవహారంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సినిమా అవకాశం పేరుతో మోసం

**హైదరాబాద్, మే 19**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ యువతిపై ఇద్దరు యువకులు లైంగికదాడికి పాల్పడిన ఘటన కలకలం రేపుతోంది. సినిమా షూటింగ్‌లో అవకాశం ఇస్తామని నమ్మించి యువతిని గదికి తీసుకెళ్లి రెండు రోజుల పాటు అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల వివరాల ప్రకారం జూబ్లీహిల్స్ మెట్రో స్టేషన్ సమీపంలో నివసిస్తున్న ఇద్దరు అనాథ యువతులు చిన్న చిన్న సినిమా షూటింగ్‌లు, ఈవెంట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఓ యువకుడు బాధిత యువతితో పరిచయం పెంచుకుని సినిమా షూటింగ్ అవకాశం ఉందంటూ నమ్మించాడు. అనంతరం ఆమెను సికింద్రాబాద్‌లోని ఓ గదికి తీసుకెళ్లిన నిందితుడు, తన స్నేహితుడితో కలిసి రెండు రోజుల పాటు లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నెల 16న ర్యాపిడో ద్వారా యువతిని తిరిగి పంపించినట్లు సమాచారం. ఇంటికి వచ్చిన ఆమె ఒంటిపై గాయాలు ఉండటాన్ని గమనించిన స్నేహితురాలు వెంటనే గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించింది. వైద్యులు వివరాలు అడగడంతో తనపై లైంగికదాడి జరిగిన విషయాన్ని బాధితురాలు వెల్లడించినట్లు తెలిసింది.

దీంతో బాధితురాలి స్నేహితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా ఇద్దరు గుర్తుతెలియని యువకులపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఫోన్ కాల్ వివరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

సినిమా అవకాశాల పేరుతో యువతులను మోసం చేసే ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల మాటలు నమ్మి వెళ్లొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

# సామజిక మాధ్యమాలపై సాక్ఐ

మొదటిపేజీ తరువాయి

ప్రచారాలను తగ్గించేందుకు 'సాక్ ఐ' పేరుతో ఏఐ ఆధారిత సామజిక మాధ్యమాల మానిటరింగ్ వ్యవస్థ ప్రారంభించారు.

సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులను ఆటోమేటెడ్‌గా గుర్తింపు

నేర నెట్‌వర్క్‌ల విశ్లేషణకు ఏఐ సాంకేతికతను వినియోగించనున్నారు.అలాగే

మహిళలు, చిన్నారుల భద్రతకు ముప్పుగా ఉన్న కంటెంట్‌పై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు.హానికర అభ్యంతరకర పోస్టులను తొలగించే చర్యలు సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులకు ఆధునిక సాంకేతిక సహాయం సామజిక మాధ్యమాలలో భద్రత, చట్టవ్యవస్థ బలోపేతానికి. అధునాతన టెక్నాలజీ వాడకం ఎంతో ఉపయోగం కానున్నది. సామాజిక మాధ్యమాల్లో ఒక కంటెంట్ రాగానే అందులో ఉన్న వాస్తవం ఎంత అది నిజామా లేదా అనికూడా గమనించకుండా పంపడం కు ఇక చెక్ పడనుంది. కొత్త టెక్నాలజీ నేరాల నియంత్రణకు ఉపయోగపడనుంది. ఒక వైపు సైబర్ నేరాల అదుపు కోసం ఎప్పటికప్పుడు కొత్తగా ఆలోచిస్తున్న పోలీసు విభాగం ఏఐ టెక్నాలజీ వాడటం మూలంగా మరింత సైబర్ నేర నియంత్రణ జరిగే అవకాశం ఉంది.




# వాట్సాప్ మీ-సేవ.. మరిన్ని జీహెచ్ఎంసీ సేవలు

- **కొత్తగా తొమ్మిది పౌర సేవలు అందుబాటులోకి**
- **డిజిటల్ సేవలను మరింత విస్తరించిన ప్రభుత్వం**

**హైదరాబాద్, మే 19 :**

జీహెచ్ఎంసీకి సంబంధించిన పౌర సేవలను కొత్తగా మీసేవ వాట్సాప్, చాట్‌బాట్ ద్వారా ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రజలకు మరింత సౌకర్యం, అందుబాటు, పారదర్శకత కల్పించే దిశగా ఈ సేవలను విస్తరించారు. ఈ మేరకు ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్తగా జీహెచ్ఎంసీ ప్రాపర్టీ అసెస్‌మెంట్ రివిజన్, జనన ధ్రువీకరణ సవరణ, మరణ ధ్రువీకరణ సవరణ, బర్త్ హోమ్(ఇంటి దగ్గర పుట్టిన), డెత్ హోమ్(ఇంటి దగ్గర చనిపోయిన), ప్రాపర్టీ డోర్ నంబర్ సవరణ, ప్రాపర్టీ పేరు సవరణ, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ సేవలను వాట్సాప్ మీసేవలో చేర్చారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరులు ఈ సేవలను వాట్సాప్ ద్వారానే పొందవచ్చని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ విభాగం తెలిపింది. సేవలు పొందేందుకు ముందుగా 8096958096 నంబర్‌ను మొబైల్‌లో 'మీ సేవ తెలంగాణ' పేరుతో సేవ్ చేసుకోవాలి. అనంతరం వాట్సాప్‌లో ఆ నంబర్‌కు హాయ్(Hi) సందేశం పంపాలి. అవసరమైన సేవ పేరు టైప్ చేసి మెనూలో కనిపించే ఓపెన్ సర్వీస్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఫారంలో అడిగిన వివరాలు, చెల్లింపు పూర్తి చేస్తే దరఖాస్తు వెంటనే వాట్సాప్ ద్వారా నమోదవుతుంది. వాట్సాప్ ఆధారిత మీ సేవ వేదికకు ప్రారంభం నుంచి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ప్రభుత్వం వెల్లడించింది. జనన ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ పత్రం, పోలీస్ చలాన్, విద్యుత్ బిల్లు, బీఐఈ ఫలితాల సేవలను ప్రజలు ఎక్కువగా వినియోగిస్తున్నట్లు తెలిపింది. రోజువారీ పరిపాలన సేవలకు వాట్సాప్‌పై ప్రజల ఆధారపడటం పెరుగుతోందని పేర్కొంది.

# లులు మార్కెట్‌లో పనికిరాని ఆహార పదార్థాలు

**హైదరాబాద్, మే 19 :**

కూకట్‌పల్లిలోని లులు హైపర్ మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా ఉన్న దాదాపు 150 కిలోల ఆహార పదార్థాలను వారు సీజ్ చేశారు. మంగళవారం ఈ హైపర్ మార్కెట్‌లో తనిఖీలు చేపట్టిన అధికారులకు పలు ఆహార పదార్థాల్లో పురుగులు ఉండటాన్ని గుర్తించారు. అలాగే నాసిరకం ఆహార పదార్థాలు నిల్వ చేసినట్లు కనుగొన్నారు. కిచెన్ అపరిశుభ్రంగా ఉండడాన్ని అధికారులు గుర్తించారు. పాడైపోయిన కూరగాయలతోపాటు పరిసర ప్రాంతాలలో పురుగులు సంచరిస్తున్నట్లు ఈ తనిఖీల్లో అధికారులు గమనించారు. గడువు సవి□పించిన ఆహార పదార్థాల పై తప్పుదారి పట్టించే విధంగా లేబుళ్లు అతికించినట్లు గుర్తించారు. గడువు ముగిసిన ఎఫఎసఎసఏఐ లైసెన్స్‌తో ప్యాక్‌డ్ ఫుడ్ విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ మార్కెట్ నుంచి బయటకు వెళ్లే డైనేజీ కూడా మాంసాహార వ్యర్థాలతో మ□సుకుపోయినట్లు తనిఖీల్లో తేలింది. కల్తీ, అధిక కృత్రిమ రంగుల అనుమానంతో పలు ఆహార పదార్థాల నమ□నాలను అధికారులు సేకరించారు.

# పాలమూరు ప్రాజెక్టులపై సీఎం ఫోకస్

మొదటిపేజీ తరువాయి






ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని పేర్కొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతో ఎంసీఆర్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ముఖ్యమంత్రి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, భూసేకరణ పరిస్థితులు, నిధుల విడుదల, ఎదురవుతున్న సమస్యలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రతి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.

భూసేకరణ నిధుల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు. భూములు కోల్పోయిన రైతులు, బాధితులకు సరైన సమయంలో పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు నిధుల కొరతతో నిలిచిపోకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని వివరించారు.

పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆగిపోకుండా అవసరమైన నిధులను విడుదల చేస్తామని తెలిపారు. ప్రాజెక్టుల పూర్తి విషయంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం సహించబోమని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులు రైతుల భవిష్యత్తును మార్చే శక్తి కలిగి ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల పరిస్థితి మెరుగుపడే అవకాశముందని అధికారులు వివరించారు. వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారుతుందని అభిప్రాయపడ్డారు.

జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాగునీటి వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ

# స్నేహం పేరుతో మోసం

- **బీటెక్ విద్యార్థినిపై అత్యాచారం**
- **టీ తాగుదామని పిలిచి మద్యం తాగించిన యువకుడు**
- **బాధితురాలి ఫిర్యాదుతో నిందితుడి అరెస్ట్**

**హైదరాబాద్, మే 19**

హైదరాబాద్ శివారు ఇబ్రహీంపట్నంలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. స్నేహితుడిగా నమ్మిన యువకుడు ఓ బీటెక్ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడ్డాడు. టీ తాగుదామని బయటకు తీసుకెళ్లి, బలవంతంగా మద్యం తాగించి ఈ ఘాతుకానికి ఒడిగట్టిన ఘటన కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

పోలీసుల వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన ఉడుతల విజయ్ ఇబ్రహీంపట్నంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అదే కళాశాలలో చదువుతున్న యువతితో అతనికి పరిచయం ఉంది. ఈ నెల 14 రాత్రి టీ తాగుదామని చెప్పి యువతిని బయటకు పిలిచిన విజయ్, తన కారులో దిల్‌సుఖ్‌నగర్‌కు తీసుకెళ్లాడు.

తిరుగు ప్రయాణంలో మద్యం కొనుగోలు చేసిన నిందితుడు, మార్గమధ్యంలోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి కారును మళ్లించినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ యువతికి బలవంతంగా మద్యం తాగించి, ఆమె మత్తులోకి వెళ్లిన తర్వాత తన గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

మరుసటి రోజు ఉదయం స్పృహలోకి వచ్చిన యువతి జరిగిన విషయాన్ని గుర్తించి తీవ్ర ఆందోళనకు గురైంది. కొంతకాలం మానసిక వేదనకు గురైన ఆమె ఈ నెల 17న ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడు విజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. యువతుల భద్రతపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

## మరోసారి కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

- **ఉభయ రాష్ట్రాల కేబినెట్ భేటీలతో తేదీల మార్పు**
- **21న జరగాల్సిన సమావేశం రద్దు**
- **త్వరలో కొత్త తేదీ ప్రకటిస్తామని కృష్ణా బోర్డు వెల్లడి**
- **నదీ జలాల అంశాలపై కీలక చర్చలకు మరో బ్రేక్**

**హైదరాబాద్, మే19:**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వాటాలు, ఇతర కీలక అంశాలపై చర్చించేందుకు ప్రతిపాదించిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 21వ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఉభయ రాష్ట్రాల ప్రభుత్వాల ముందస్తు రాజకీయ, పరిపాలనా కార్యక్రమాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

వాస్తవానికి 21వ బోర్డు సమావేశాన్ని ఈ నెల 14న నిర్వహించాలని ముందుగా నిర్ణయించారు.

అయితే అదే రోజున ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం ఖరారు కావడంతో సమావేశాన్ని ఈ నెల 21కి వాయిదా వేస్తూ గతంలో నిర్ణయం తీసుకున్నారు.

తాజాగా మార్చిన తేదీ అయిన ఈ నెల 21న తెలంగాణ మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో, KRMB సమావేశాన్ని మరోసారి వాయిదా వేయాలని తెలంగాణ ప్రభుత్వం బోర్డును కోరింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన కృష్ణా బోర్డు 21న జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

సమావేశానికి సంబంధించిన తదుపరి తేదీని త్వరలోనే ప్రకటిస్తామని కృష్ణా బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధికారులకు అధికారికంగా చేరవేసింది.

కృష్ణా జలాల పంపిణీ, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగ అంశాలపై ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగే అవకాశం ఉండటంతో ఉభయ రాష్ట్రాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. సమావేశం మరోసారి వాయిదా పడటంతో కీలక నిర్ణయాలు మరింత ఆలస్యం కానున్నాయి.

# 22, 23లలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్

**హైదరాబాద్, మే 19 :**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 433 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రొవిజనల్ మెరిట్ లిస్టును మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు మంగళవారం విడుదల చేసింది. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున (1:3) అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు ఆహ్వానించింది. హైదరాబాద్‌లోని వెంగళరావు నగర్‌లో ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రాంగణంలో ఈ నెల 22, 23 తేదీల్లో వెరిఫికేషన్ జరగనుంది. విద్యార్హత, కమ్యూనిటీనిటీ, తదితర అన్ని సర్టిఫికెట్లతో వెరిఫికేషన్‌కు హాజరు కావాలని బోర్డు పేర్కొంది. ఈ నెల 22, 23వ తేదీల్లో వెరిఫికేషన్‌కు హాజరు కాలేని వారు ఈ నెల 25న వచ్చి సర్టిఫికెట్లు అందజేయవచ్చునని బోర్డు స్పష్టం చేసింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని 34 డిపార్ట్‌మెంట్లలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి గతేడాది మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, అనస్థీషియా డిపార్ట్‌మెంట్లలోని 174 పోస్టుల భర్తీ ప్రక్రియ ఇప్పటికే పూర్తి అయింది. ఆయా పోస్టులకు ఎంపికైన డాక్టర్లకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇటీవలే నియామక పత్రాలు కూడా అందజేశారు. మిగిలిన 30 విభాగాలలోని 433 పోస్టులకు సంబంధించిన మెరిట్ లిస్టును మంగళవారం విడుదల చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన డాక్టర్ల జాబితాను విడుదల చేస్తామని బోర్డు తెలిపింది.

# ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

**హైదరాబాద్, మే 19 :**

నేటి డిజిటల్ యుగంలో జర్నలిజం రంగం వేగంగా మారుతున్న నేపథ్యంలో మీడియా వృత్తిదారులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో మంగళవారం నిర్వహించిన జర్నలిస్టుల చర్చా కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు, అకాడమీకి అనుబంధ సభ్యులు పాల్గొని మీడియా రంగ భవిష్యత్ దిశ, డిజిటలైజేషన్, మీడియా చట్టాలు, శిక్షణ కార్యక్రమాలు, జర్నలిస్టుల సంక్షేమ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద్ రెడ్డి జర్నలిస్టులను అభినందించారు. జర్నలిజం డిగ్రీ చదివే రోజుల్లో పత్రికల ఎడిటోరియల్స్ చదవడం ద్వారా సివిల్ సర్వీసులపై ఆసక్తి పెరిగిందని, అదే తన విజయానికి పునాది అయిందని తెలిపారు. ఐ.వెంకట్ రావు మాట్లాడుతూ మీడియా అకాడమీ చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ మరిన్ని పుస్తకాలను అకాడమీకి అందజేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ మాట్లాడుతూ జర్నలిజం తనకు ధైర్యం, గుర్తింపు ఇచ్చిందని పేర్కొంటూ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక జర్నలిజానికి అనుగుణంగా అకాడమీ డిజిటల్ క్లాసులు, ఇంక్యుబేటర్ ఏర్పాటు చేయాలని, గ్యాగ్ ఆర్డర్ వంటి అంశాలపై చర్చలు నిర్వహించాలని సూచించారు. దేవులపల్లి అమర్ మాట్లాడుతూ 16 మంది వెటరన్ జర్నలిస్టుల వీడియోలను పుస్తకాల రూపంలో తీసుకురావాలని కోరారు. మీడియా రంగంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రభావం పెరుగుతోందని, జర్నలిస్టులు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన |ంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు సభ్యులు సూచించారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఆధునిక శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాములు, డెస్క్ జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణలు నిర్వహించాల్సిన అవసరం ఉం<న్నారు. అకాడమీ భవనంలోని డిజిటల్ సదుపాయాలు, ఆధునిక ఆడిటోరియం, బోర్డు రూమ్, లైబ్రరీ, కంప్యూటర్ రూమ్ వంటి వసతులను మరింత సమర్థవంతంగా వినియోగించి జర్నలిస్టులకు ప్రయోజనం కలిగించాలని అభిప్రాయపడ్డారు. పాత పత్రికలు, అరుదైన పుస్తకాలు, నిజాం కాలం నాటి ప్రచురణలు, తెలుగు గ్రంథాలు తదితరాలను డిజిటలైజ్ చేసి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. పలువురు సీనియర్ జర్నలిస్టులు తమ వద్దనున్న విలువైన పుస్తకాలను మీడియా అకాడమీ లైబ్రరీకి విరాళంగా అందిస్తామని తెలిపారు.

# జలమండలిలో భారీ అవినీతి బట్టబయలు

**హైదరాబాద్, మే 19**

హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డులో భారీ అవినీతి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ ఎస్ ఎల్ కుమార్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు బయటపడటంతో కలకలం రేగింది.

ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, సుమారు రెండున్నర కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పలు కీలక ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేసినట్లు సమాచారం. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదు లెక్కింపు, బంగారు ఆభరణాల సీజ్ ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఈ దాడుల్లో లభించిన పత్రాల ఆధారంగా మరిన్ని ఆస్తుల వివరాలను కూడా ఏసీబీ అధికారులు సేకరిస్తున్నారు.ప్రాథమిక దర్యాప్తులో భాగంగా ఎస్ ఎల్ కుమార్ పేరుతో హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీల్లో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు గుర్తించారు. నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమితో పాటు పలు విలాసవంతమైన వాహనాలు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని ఏసీబీ అంచనా వేస్తోంది.

ప్రస్తుతం ఎస్ ఎల్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఆస్తులకు సంబంధించిన ఆదాయ వనరులు, బ్యాంకు లావాదేవీలు, లాకర్ల వివరాలపై లోతుగా విచారణ కొనసాగుతోంది. త్వరలో బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేసే అవకాశముంది.

ఇటీవల రవాణా శాఖ అధికారికి సంబంధించిన అక్రమాస్తుల కేసు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారిపై జరిగిన దాడులు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించనున్నారు.



# దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి!

## సరైన మార్కెటింగ్ యంత్రాంగం లేక ఆక్వా రైతుల అరిగోస

## ట్రంప్ సుంకాలు, ధరల పతనం, మేత రేట్ల మోతతో కుదేలు

## లేఖలతో సరిపెడుతున్న కూటమి సర్కార్

## 140 కోట్ల దేశీయ మార్కెట్టే ఏకైక శరణ్యం!

మనదేశంలో పటిష్టమైన మార్కెటింగ్ విధానాలు, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. మదనపల్లి టమోటాలు, నిజామాబాద్ పసుపు, గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చితో పాటు వడ్లు, మక్కలు, శనగలు పండించే రైతుల పరిస్థితి ఎలా ఉందో.. ప్రస్తుతం ఆక్వా రైతుల పరిస్థితి కూడా అలాగే తయారైంది. దేశంలో ఏ మూల ఏం పండినా, దానిని మారుమూల ప్రజలకు చేరవేసే సమర్థవంతమైన మెకానిజం మనదేశంలో ఇంకా బలపడలేదు. మనదగ్గర మక్కలు పండితే సరైన ధర రాదు కానీ, విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ పేరిట వాల్యూ యాడ్ చేసి పావుకిలోను వందల రూపాయలకు అమ్ముకుంటున్నారు. మన సొంత పంటలను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకోలేకపోవడం మన వైఫల్యమే.

### ట్రంప్ సుంకాలు - ఆక్వాపై దెబ్బ:

ప్రస్తుతం ఆక్వా రైతాంగాన్ని ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పుకోనీయడం లేదు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టగానే విధించిన దిగుమతి సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది మన రొయ్యల రైతులే. భారతీయ రొయ్యలపై అమెరికా ఏకంగా 60 శాతం వరకు దిగుమతి సుంకం బాదడంతో, ఇక్కడ స్థానిక మార్కెట్లో రొయ్యల ధరలు 20 నుండి 30 శాతం వరకు పడిపోయాయి. ఈ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై తీవ్రంగా పడింది. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి సుంకాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఏపీలోని కూటమి సర్కార్ కూడా ఒకటి రెండు సార్లు కేంద్రానికి లేఖలు రాయడం తప్ప ఆక్వా రంగాన్ని ఆదుకోవడానికి పెద్దగా పట్టుబట్టడం లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ నిర్వాకం వల్ల ఆక్వా రైతులు అధోగతి పాలవుతున్నారు.

### ఫీడ్ కంపెనీల దోపిడీ - ధరల మోత:

మరోవైపు అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం కారణంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడి చార్జీలు పెరగడం రైతులను బెంబేలెత్తిస్తోంది. అంతలోనే ఫీడ్ (మేత) కంపెనీలు ఇష్టానుసారంగా, ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడుతున్నాయి. ఫిబ్రవరిలో కిలోపై రూ.4 పెంచిన కంపెనీలు, ఇటీవల మళ్లీ కిలోపై రూ.10 వరకు పెంచుతామని ప్రకటించాయి. రైతుల నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా ఆపింది. నిజానికి ఏపీ ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం.. ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు, ప్రభుత్వం సమక్షంలో చర్చలు జరగాలి. వరి కంటే ఆక్వా సాగుతో అధిక ఆదాయం వస్తుందని నమ్మించడంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. కానీ వ్యాధులు, మేత ధరలు, ప్రకృతి విపత్తుల వల్ల సాగు రోజురోజుకూ కాస్ట్లీగా మారింది. కూటమి ప్రభుత్వం తాము ఫీడ్ ధరలు తగ్గించామని, యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామని చెబుతున్నా, పెరిగిన ఖర్చులతో పోలిస్తే ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ చాలా తక్కువ. పైగా విద్యుత్ సబ్సిడీపై ఎన్నో ఆంక్షలు విధిస్తున్నారు.

### విజనరీ ఆలోచనలు కాదు.. ఆచరణ కావాలి:

ఆక్వా రైతులను ఆదుకోవాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖలు రాసి సరిపెడుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో మార్గాలను అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదనే ఆరోపణల నేపథ్యంలో.. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరడం మంచి ఆలోచనే. కానీ, కేవలం లేఖలతోనే సమస్యలు తీరవు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ చార్జీల సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు మనకున్న ఏకైక ప్రత్యామ్నాయం.. రొయ్యలను దేశీయంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలను చేర్చేలా ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. దేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు సులభంగా చేరేలా రవాణా, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇప్పటికీ పక్కనే ఉన్న హైదరాబాద్ లాంటి మహానగరానికి కూడా సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. రైతులు పండించే పంటలకు దేశీయంగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయనంత కాలం ఇలాంటి సంక్షోభాలు వస్తూనే ఉంటాయి. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించడం ఆపి, పక్కా ప్రణాళికతో ఆక్వా రంగాన్ని రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# ఎబోలా వ్యాప్తిపై అమెరికా కఠిన ఆంక్షలు

- భారత్‌లోనూ హై అలర్ట్!
- ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై నిషేధం..
- వీసాలు తాత్కాలికంగా నిలిపివేత
- డిజాస్టర్‌గా ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- రంగంలోకి దిగిన యూఎస్ సీడీసీ
- భారత్‌కు ప్రస్తుతానికి ముప్పు తక్కువే..
- ప్రయాణాల దృష్ట్యా ఎన్‌సీడీసీ నిఘా






**వాషింగ్టన్/న్యూఢిల్లీ, మే 19:** ఆఫ్రికా ఖండంలో ప్రాణాంతక 'ఎబోలా' వైరస్ (ముఖ్యంగా అరుదైన బుందిబుగ్యో స్ట్రెయిన్) తీవ్రస్థాయిలో విజృంభిస్తుండటంతో అంతర్జాతీయ సమాజం ఉలిక్కిపడింది. ఈ మహమ్మారి వ్యాప్తిని అడ్డుకోవడానికి అమెరికా ప్రభుత్వం అత్యంత కఠినమైన ముందస్తు జాగ్రత్త చర్యలను ప్రకటించింది. వైరస్ ప్రభావిత ఆఫ్రికా ప్రాంతాల నుంచి వచ్చే విమాన ప్రయాణికులపై ప్రవేశ ఆంక్షలు విధించడంతో పాటు, అక్కడ వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండాలలో ఎబోలా వ్యాప్తి తీవ్రమవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని 'అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి'గా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్, హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగాలు సంయుక్తంగా ఈ నివారణ చర్యలు చేపట్టాయి.

### అమెరికా ఆంక్షలు - అంతర్జాతీయంగా విమర్శలు

కొత్త నిబంధనల ప్రకారం.. గత 21 రోజుల్లో ఉగాండా, కాంగో, దక్షిణ సూడాన్ దేశాలలో ప్రయాణించిన అమెరికాయేతర పాస్‌పోర్ట్ హోల్డర్లపై తాత్కాలిక ప్రయాణ నిషేధాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఉగాండా రాజధాని కంపాలాలోని అమెరికా ఎంబసీ అన్ని రకాల వీసా సేవలను నిలిపివేసింది. కాంగోలో విధులు నిర్వహిస్తున్న ఒక అమెరికన్ సిబ్బందికి కూడా ఎబోలా వైరస్ సోకినట్లు డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ సతీష్ పిళ్ళై ధృవీకరించారు. అతనికి పాజిటివ్‌గా నిర్ధారణ కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం జర్మనీకి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అతని ప్రైమరీ కాంటాక్టులో ఉన్న మరో ఆరుగురిని క్వారంటైన్‌కు తరలించారు. అయితే, ఈ ఎబోలా సంక్షోభంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పందిస్తున్న తీరుపై అంతర్జాతీయంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ప్రపంచ ఆరోగ్య సంస్థ నుండి వైదొలగడం, గతంలో ఎబోలా నియంత్రణలో కీలక పాత్ర పోషించిన 'యూఎస్ ఎయిడ్' నిధులలో కోత విధించడం ప్రస్తుత నియంత్రణ ప్రయత్నాలపై ప్రతికూల ప్రభావం చూపాయనే ఆరోపణలు వస్తున్నాయి. వందలాది కేసులు నమోదై, తీవ్రంగా వ్యాపించిన తర్వాతే ప్రభుత్వం మేల్కొని ఇటువంటి ప్రయాణ నిషేధాలు విధించడం వ్యూహాత్మక వైఫల్యమని జార్జ్‌టౌన్ యూనివర్సిటీ నిపుణులు మాథ్యూ కావనాగ్ విమర్శించారు.

### భారత్‌లో నిఘా తీవ్రం - ఎయిమ్స్ వైద్యుల సూచన

మరోవైపు ఆఫ్రికాలోని కాంగో, ఉగాండా దేశాల్లో ఎబోలా కారణంగా ఇప్పటికే 100 మందికి పైగా మృతి చెందగా, 390కి పైగా అనుమానిత కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ఎబోలా వ్యాప్తిని జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం నిశితంగా గమనిస్తోందని, దేశంలోకి ఈ వైరస్ ప్రవేశించకుండా అంతర్జాతీయ విమానాశ్రయాలలో నిఘా పెంచినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు లేనప్పటికీ, అంతర్జాతీయ ప్రయాణాలు మరియు గ్లోబల్ కనెక్టివిటీ ఎక్కువగా ఉన్నందున భారత్ అంటువ్యాధుల ముప్పు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఢిల్లీలోని ఎయిమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ హెచ్చరించారు. ప్రస్తుతానికి దేశానికి ఎబోలా ముప్పు చాలా తక్కువగానే ఉందని, ఈ వ్యాధి వ్యాప్తిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే సరిహద్దుల వద్ద నిఘా, స్క్రీనింగ్ పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు.

# వీధికుక్కలను తరలించాల్సిందే!

- గత ఆదేశాలు అమలు చేయాల్సిందే
- ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు
- ప్రతీ జిల్లాలో పూర్తిస్థాయి బర్త్‌కంట్రోల్
- స్కూళ్లు, కాలేజీలు, బస్టాండ్లలో కుక్కలు లేకుండా చేయాలి
- సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు



**న్యూఢిల్లీ, మే 19:** దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగిస్తున్న వీధికుక్కల బెడదపై దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మరోమారు అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. బహిరంగ ప్రదేశాల నుండి వీధికుక్కలను తరలించాల్సిందేనని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసింది. గతంలో తాము జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించుకోవాలని లేదా సవరించాలని కోరుతూ జంతు సంక్షేమ బోర్డు, జంతు ప్రేమికులు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు మంగళవారం నిర్ద్వంద్వంగా కొట్టివేసింది. వీధికుక్కల సమస్యను కేవలం జంతు సంక్షేమ కోణంలోనే కాకుండా, అంతకంటే ముఖ్యంగా ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పిటిషనర్లకు కోర్టు తేల్చిచెప్పింది. ప్రజల, ముఖ్యంగా చిన్న పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు వంటి పబ్లిక్ ప్రదేశాలలో కుక్కలు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా రూపొందించిన నియమావళిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఇందులో భాగంగా దేశంలోని ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తి స్థాయి 'యానిమల్ బర్త్ కంట్రోల్' కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ఆయా జిల్లాల జనాభాను, కుక్కల సంఖ్యను బట్టి అవసరమైతే ఈ బర్త్ కంట్రోల్ కేంద్రాల సంఖ్యను మరింత పెంచాలని సూచించింది. రేబిస్ వ్యాధి బారిన పడిన లేదా మానవ ప్రాణాలకు ముప్పుగా పరిణమించేలా అత్యంత ప్రమాదకరంగా మారిన వీధికుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన అన్ని రకాల కఠిన చర్యలను (యుతనేషియా/నిర్మూలన వంటివి) తీసుకోవచ్చని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. అలాగే కుక్క కాటుకు గురైన వారికి తక్షణ చికిత్స అందేలా దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు, మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దిశానిర్దేశం చేసింది. కేవలం వీధికుక్కలే కాకుండా, జాతీయ రహదారులపై ఇష్టానుసారంగా సంచరించే పశువుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించింది. హైవేలపై తిరిగే జంతువుల వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ఏఐకి స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం వీధికుక్కల నియంత్రణ కోసం క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే మున్సిపల్, స్థానిక సంస్థల ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని, విధినిర్వహణ క్రమంలో వారిపై ఎలాంటి బలవంతపు చర్యలు లేదా వేధింపులకు పాల్పడవద్దని సుప్రీంకోర్టు ప్రభుత్వాలను ఆదేశించింది.

# దేశంలో ఆర్థిక తుఫాన్

### కేంద్ర ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణం.. రెండు సార్లు ఇంధన ధరల పెంపు

### ఈ సంక్షోభం అదానీ, అంబానీ, మోదీపై ఉండదు : రాహుల్ సంచలన వ్యాఖ్యలు

**రాయబరేలి:** ఐదు రోజుల్లో రెండు సార్లు ఇంధనం ధరలు పెరగడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో ఆర్థిక తుఫాన్ రాబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలే ఈ దుస్థితికి కారణమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సృష్టించిన ఆర్థిక వ్యవస్థ కుప్పకూలనుందని, సాధారణ ప్రజానీకంపై ఇది పెనుభారం కానుందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో రెండ్రోజుల పర్యటనకు వచ్చిన రాహుల్ అక్కడి మీడియాతో మాట్లాడుతూ, బిలియనీర్లు, పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వ ఆర్థిక విధానాల రూపకల్పన జరిగిందన్నారు. ఇది పూర్తిగా కుప్పకూలనుందని చెప్పారు. దేశ యువత, రైతులు, చిన్న వ్యాపారులపై ఆర్థిక సంక్షోభ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వివరించారు. అయితే ఈ ప్రభావం అదానీ, అంబానీ, మోదీలపై ఏమాత్రం ఉండదన్నారు. మునుముందు అంతా ఇక గడ్డుకాలమేనని చెప్పారు. ఆర్థిక సంక్షోభ నివారణకు కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి బదులు విదేశాలకు వెళ్లొద్దని మోదీ చెబుతున్నారని, ఆయన మాత్రం ప్రపంచమంతా తిరుగుతుంటారని విమర్శించారు. 'బిలియనీర్ల కోసం మోదీ ఆర్థిక వ్యవస్థను తారుమారు చేశారు. గత కొన్ని రోజులుగా ఈ విషయమే ప్రజలకు నేను వివరిస్తున్నాను. ఇప్పుడు ఆర్థిక సంక్షోభం విరుచుకుపడనుంది. ఇందువల్ల కీలక పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలపై ఎలాంటి ప్రభావం ఉండదు. వాళ్లు హాయిగా తామున్న చోటే ఉంటారు. కానీ యూపీలోని యువకులు, ప్రజలపై ఈ ఆర్థిక తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుంది' అని రాహుల్ అన్నారు.





# గల్ఫ్ దేశాల విజ్ఞప్తితో ఇరాన్‌పై దాడి వాయిదా

### ట్రంప్ కీలక ప్రకటన



**వాషింగ్టన్:** ఇరాన్‌పై జరగాల్సిన సైనిక దాడిని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గల్ఫ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు దౌత్య చర్చలకు మరికొంత సమయం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. యుద్ధం మరింత విస్తరించకుండా చర్చలను కొనసాగించాలని ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నాయకులు కోరారని, దాంతో మంగళవారం జరగాల్సిన దాడిని వాయిదా వేసినట్టు ట్రంప్ వెల్లడించారు. ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేసినట్టు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. 'ఇరాన్‌పై సైనిక దాడిని వాయిదా వేశాం. సంతృప్తికరమైన ఒప్పందం కుదరకపోతే, పూర్తి స్థాయి భారీ దాడికి అమెరికా సిద్ధంగా ఉంది. ఎప్పుడైనా దాడి చేసేందుకు సిద్ధంగా ఉండాలని అమెరికా సైన్యాన్ని ఆదేశించా' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల ఇరాన్ నుంచి వచ్చిన కొత్త శాంతి ప్రతిపాదన, పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కూడా దాడిని వాయిదా వేయాలనే నిర్ణయంలో కీలక పాత్ర పోషించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య అణు చర్చలు, హోర్ముజ్ జలసంధి భద్రత, ఆంక్షల సడలింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇరాన్ అణ్వాయుధాలు అభివృద్ధి చేయకూడదన్న విషయంలో మాత్రం అమెరికా కఠిన వైఖరిని కొనసాగిస్తోంది.

# తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

- ఉద్యమకారులకు 250 గజాల స్థలం, 25 వేల పెన్షన్ ఇవ్వాలి
- మాదాసు శ్రీనివాసరావు



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్మృతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. కమిటీ చైర్మన్ కే. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ నాయకత్వంలో ఉద్యమకారులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాం" అని అన్నారు. అనేక త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఆ రోజు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించాలి" అని ఆయన కోరారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ. 25 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఉచిత బస్ పాసు, ఉద్యమకారుల గుర్తింపు కార్డు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉంది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త ప్రకటిస్తారని ఆశిస్తున్నాం" అని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మందటి వెంకటేశ్వరరావు, వడ్డే జగన్, తీగ రాములు, గూగులోతు ఆంజనేయులు, సురగాని యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల కోసం ఏకమవుదాం



**కీసర, రాజముద్ర న్యూస్:** కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీలోనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు 219వ వారం పూల (జ్ఞాన) మాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాడుగుల చంద్రమౌళి రోషిని , అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే కు 19వ వారం పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాలమహానాడు సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం లు హాజరై మహనీయుల విగ్రహాలకు ఘనంగా పూలమాలలు సమర్పించారు. అనంతరం అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ.. మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రత్న డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ లు వెనుకబడిన వర్గాల కు చేసిన సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాట రాజు, గౌరవ అధ్యక్షుడు అబ్బులు, మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, మాల సంక్షేమ సంఘం కోశాధికారి చెన్నయ్య, రాధాక్రిష్ణ , జయమయ్య, శ్రీనివాస్, వినాయక రావు, అనిల్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ర్యాంక్ సాధించిన మల్లాడి రుషికి కెటిఆర్ శుభాకాంక్షలు

**ఎంసెట్ 2026 రాష్ట్ర స్థాయి తొలి ర్యాంక్ సాధించిన మల్లాడి రుషికి అభినందనలు తెలిపిన కెటిఆర్..**



**హైద్రాబాద్, రాజముద్ర న్యూస్:** ఎంసెట్ - 2026 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 156.63 మార్కులతో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంక్ సాధించిన చిలుక నగర్ డివిజన్‌కు చెందిన ప్రతిభావంతురాలు కొండల్ రెడ్డి కుమార్తె మల్లాడి రుషికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఘనంగా అభినందనలు తెలిపారు. మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కెటిఆర్ చేతుల మీదుగా రూ.లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రుషి ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నానక్ రామ్ గూడ లోని కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) నివాసానికి తీసుకెళ్ళి అభినందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించడం ఎంతో గొప్ప విషయమన్నారు. మల్లాడి రుషి విజయం చిలుక నగర్ డివిజన్‌తో పాటు మొత్తం ఉప్పల్ నియోజక వర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. నేటి యువత లక్ష్యసాధన కోసం పట్టుదలతో ముందుకు సాగితే ఎలాంటి విజయాన్నైనా అందుకోవచ్చని రుషి నిరూపించిందని కొని యాడారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన,నిరంతర శ్రమతో చదివితే ఉన్నత ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థి అంకితభావం కలిసి విజయానికి పునాది అవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మల్లాడి రుషి సాధించిన ఘన విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, తెలంగాణ విద్యార్థులు దేశ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. రుషి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సమాజ హితానికి, మంచి పనులకు పాటుపడాలి

- అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడితే రౌడీ షీట్స్ నమోదు చేస్తాం
- పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తాం
- సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** కేసుల్లో సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ షీట్స్, గంజాయి కేసుల్లో షీట్స్ ఉన్న వ్యక్తులకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు డివిజన్ స్థాయి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై మాట్లాడారు. గతంలో చేసిన పనుల నుండి పాఠాలు నేర్చుకుని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సమాజ హితం కోసం,మంచి పనుల కోసం పాటుపడా లని కోరారు. అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ నమోదు చేస్తాము, పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తాం అని హెచ్చరించారు. ప్రతి నెలా కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందరిపై పోలీసు నిఘా ఉన్నది ప్రస్తుత జీవన శైలి, ఎలాంటి పనులు చేస్తున్నారు అని గమనిస్తు న్నాము అన్నారు. మంచి ప్రవర్తన కలిగి ఉంటే ఎలాంటి పైరవిలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన చేసి చట్టప్రకారం షీట్స్ ఎత్తి వేస్తామని అన్నారు. అలవా టుగా నేరాలకు, అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరిం చారు. కేసుల్లో పోలీసు దర్యాప్తులో వేగం, నాణ్యత పెరిగినది పక్కా ఆధారా లతో కోర్టులకు పంపిస్తాం అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడవద్దని అని కోరారు. కేసుల్లో త్వరితగతిన శిక్షలు అమలౌతు న్నాయి అన్నారు. గరిడేపల్లి, మెల్లచెరువు, మునగాల, మోతే పోలీస్ స్టేషన్ ల నందు నమోదైన హత్య కేసుల్లో జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు ఏడుకొండలు, సాయిరాం,శివతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పల్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, రాజముద్ర న్యూస్:** ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా,మురుగునీటి వ్యవస్థల దుస్థితిపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకుని, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ పంకజని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బగాయత్ లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదించి, ప్రాధాన్యత ప్రాతిపదికన నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా, సక్రమమైన మురుగునీటి పారుదల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.

## రామారెడ్డి లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**రామారెడ్డి రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఎల్లారెడ్డి నియోజకవర్గా ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో కళ్యాణ లక్షి 15చెక్కులు రామారెడ్డి, పోసానిపేట్, కన్నాపూర్, గిద్ద రంగంపేట్ వివిధ గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉమలత, సర్పంచులు బండి ప్రవీణ్, కిషన్ యాదవ్, గొల్ల మహేష్, ఉప సర్పంచ్లు అంజయ్య, నవీన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నామాల లింబాద్రి, జెసిబి శేఖర్, ఎండి ఇర్ఫాన్, బి పెట్ నరసింహులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల వద్ద రైతుల ఆందోళన



**రాజముద్ర న్యూస్, సత్తుపల్లి:** వేంసూర్ మండల పరిధిలోని కల్లూరు గూడెం ఏఎంసీ గోదాముల వద్ద రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. మొక్కజొన్న దిగుమతుల కోసం రోజుల తరబడి గోదాముల వద్ద వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీల కొరత కారణంగా పంట దిగుమతులు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో గోదాముల వద్దే ఉండిపోవాల్సి వస్తోందని తెలిపారు. దీంతో రైతులకు అదనపు ఖర్చులు, ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని హమాలీల సమస్యను పరిష్కరించి, పంట దిగుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# కార్మిక ఉద్యమ కేంద్రంగా సిఐటియు యూనియన్ కార్యాలయం ప్రారంభం







**కామ్రేడ్ పుప్పాల శ్రీకాంత్**

**కీసర, రాజముద్ర న్యూస్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, కీసర మండల పరిధిలోని బోగారం ఇండస్ట్రియల్ ఎస్టేట్ కేఎల్ఆర్ పార్కు జన్నారం కాలనీ వద్ద మంగళవారం సిఐటియు కార్యాలయాన్ని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మే 19 పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సిఐటియు నూతన కార్యాలయం ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఆందోళన పోరాటంలో సిఐటియు ముందు బాగా ఉంటుందన్నారు. ఎక్కడ కార్మికులకు అన్యాయం జరిగిన కార్మిక చట్టాలు అమలు కాకపోయినా కార్మిక హక్కులను కాల రాసిన సిఐటియు కార్మిక వర్గానికి అండగా నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ సీఐటీయూ కార్యాలయం కీసర మండల పరిధిలో ఉన్న అన్ని రంగాల కార్మికుల సమస్యలపై ఆందోళన పోరాటాలకు పునాది కావాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్ర అశోక్ మాట్లాడుతూ.. పారిశ్రామిక ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ కె ఎల్ ఆర్ పార్క్ వద్ద సిఐటియు యూనియన్ ఆఫీస్ ఏర్పాటు చేయడం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్మికులకు భరోసా ఇచ్చి వారి దైనందిక జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కోసం సిఐటియు కృషి చేస్తుందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారంతోపాటు కార్మికుల నివాసం ఉంటున్న ప్రాంతంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కూడా సిఐటియు కృషి చేస్తుందన్నారు. సిఐటియు కార్యాలయం ఉద్యమాలకు కేంద్రంగా కార్మికులకు భరోసా ఇచ్చే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం సిఐటియు కీసర మండల కార్యదర్శి జిల్లా కమిటీ నాయకులు బంగారు నర్సింగరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చింతకింది అశోక్, శివన్నారాయణ, కలవల శ్రీనివాస్, సిల్వర్ సుదర్శన్, ఎండి సుభాన్, చందులాల్, శశి రాజు ,ఎండి నాజర్,కలమ్మ ,తార ,యాదమ్మ,సాయమ్మ,రాజేశ్వరి ,రాజేశ్వరి,సుశీల దురదన తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయిలో సమగ్ర భూ సర్వేలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తిరుమలాయపాలెం మండలం లోని కాకరవాయి గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వేలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ప్రత్యక్షంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వేలను పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలని సర్వేయర్లకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి భూమి వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమం ద్వారా భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతులకు భూమి హక్కుల పరిరక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా సర్వే సిబ్బందికి సహకరించాలని కోరారు. సర్వే సందర్భంగా భూమి హద్దులు, రికార్డుల నమోదు, మ్యాపింగ్ విధానాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి రాజేందర్ తహసిల్దార్ లూథర్ విల్సన్, డిప్యూటీ తహసిల్దార్ సుధీర్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పవన్ కుమార్ లక్ష్మణ్ ఎంపీవో ప్రభాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనకు ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

**రాజముద్ర న్యూస్, హన్మకొండ:** జనగణనకు ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో అవసరమని పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి నారాయణ అన్నారు. దామెర మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జనగణన కార్యక్రమ నిర్వహణ, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) అమలు, పెండింగ్ ఓటర్ల మ్యాపింగ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల సహకారం అవసరమని, పెండింగ్లో ఉన్న ఓటర్లను వారి తల్లిదండ్రులతో మ్యాపింగ్ చేయడంలో గ్రామ స్థాయిలో చొరవ తీసుకోవాలని సూచించారు. దామెర తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు సర్పంచులు, పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. గ్రామ స్థాయిలో జనగణన, ఓటర్ల మ్యాపింగ్ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి రాజకీయ పార్టీల అధ్యక్షులు, గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు అంబలి పంపిణీ



**రాజముద్ర న్యూస్, గంభీరావుపేట:** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సల్ల, జావా అంబలి పంపిణీ చేశారు. మండుతున్న ఎండల కారణంగా కూలీలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన ఆంజనేయులు, ఉప సర్పంచ్ గొర్రె సుదర్శన్, వార్డు సభ్యులు పాల్గొని కూలీలకు స్వయంగా సల్ల, జావా అంబలి అందజేశారు. వేసవి కాలంలో చల్లని పానీయాలు అందించడంతో కూలీలకు ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. కూలీలు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కళ్యాణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు

**రాజముద్ర న్యూస్, ఆదిలాబాద్:** సిపిఎం పార్టీ నిర్మాత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలను ప్రజా సంఘాల కమిటీల ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి కుండిషేక్ గూడ ఉప సర్పంచ్ కుమ్ర భీంరావ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సుందరయ్య చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసులకు జీవో నం.3 ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొట్నాక్ సాకారం, సీఐటీయూ మండల కన్వీనర్ కొడప యశ్వంత్, నాయకులు మెస్రం కేశవ్, సిడం బాపూరావు, మనవి మానుకు, కిషన్, సుంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ డ్రైవింగ్ చేస్తే మీ భరతం పడతాం

- ఒక చేత్తో సెల్ఫోన్, మరో చేత్తో డ్రైవింగ్ చేయడం మీ ప్రాణాలకే ప్రమాదం..
- మొబైల్ డ్రైవింగ్ అనేది అత్యంత ప్రమాదకరం..
- 100కు పైగా వాహనదారులపై కేసులు నమోదు...
- శివశంకర్, ట్రాఫిక్ సిఐ,జవహర్ నగర్



**జవహర్ నగర్, రాజముద్ర న్యూస్:** మల్కాజ్గిరి కమిషనరేట్లో సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశానుసారం జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం జవహర్ నగర్ ట్రాఫిక్ పిఎస్ పరిధిలో నాగారం, దమ్మాయిగూడ ప్రాంతాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. మంగళవారం నిర్వహించిన డ్రైవ్ లో సుమారు 100కు పైగా వాహనదారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. మొబైల్ డ్రైవింగ్ అనేది అత్యంత ప్రమాదకరం. వాహనదారులు ఒక చేత్తో సెల్ఫోన్, మరో చేత్తో డ్రైవింగ్ చేయడం మీ ప్రాణాల రక్షణకు ప్రశ్నార్థకం. ఫోన్లో మాట్లాడుతున్నప్పుడు మైండ్ అటెన్షన్ డైవర్షన్ లో ఉంటుంది. అంతే ఫోన్లో మాట్లాడుతూ.. పూర్తిగా డ్రైవింగ్ మీద దృష్టి కేంద్రీకరించలేరు కాబట్టి మాట్లాడుతున్న వ్యక్తిని ఇమాజినేషన్ చేస్తూ వాహనాన్ని నడుపుతూ ఉంటారు. ఆ సమయంలో అనుకోని అవాంతరం వచ్చినా, మనుషులు కానీ, వాహనాలు కానీ అడ్డం వచ్చినా, వాహనంపై బ్యాలెన్స్ కోల్పోయి ప్రమాదం జరగడానికి ఆస్కారం ఉంటుంది. మొబైల్ డ్రైవింగ్ చేసే వ్యక్తి కాక ఇతరులకు కూడా ప్రమాదం వాటిల్లుతుంది. మొబైల్ డ్రైవింగ్ చేస్తూ పెద్ద పెద్ద ప్రమాదాలు సంభవించిన సంఘటనలు గతంలో కోకొల్లలు. గతంలో మెదక్ జిల్లాలో స్కూల్ బస్సు డ్రైవర్ మొబైల్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేస్తూ రైల్వే ట్రాక్ పై స్కూల్ బస్సు వచ్చినప్పుడు పిల్లలు ఎంత అరచినా, అతను వినకపోవడం వల్ల రైలు యాక్సిడెంట్ తో ఎంతోమంది చిన్నారులు మృతి చెందడం జరిగిన మాట వాస్తవం. ప్రతిరోజు అనునిత్యం మొబైల్ లో మాట్లాడుతూ పరధ్యానంతో డ్రైవింగ్ చేయడం మూలంగా ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. వీటి మూలంగా గాయాలపాలవడం లేదా మృతి చెందడం అమాయకులైన ప్రాణాలను బలిగొనడం జరుగుతుంది. కాబట్టి ప్రజలందరికీ ముఖ్యంగా వాహనదారులకు ట్రాఫిక్ విభాగం నుండి విజ్ఞప్తి ఏమనగా దయచేసి మీకు ఏదైనా ఫోన్ వచ్చినప్పుడు వాహనాన్ని సురక్షితంగా రోడ్డు కిందకు దింపి, ఆపి మాట్లాడిన తర్వాత తిరిగి మీ ప్రయాణం కొనసాగించడం మీ క్షేమం. మనకు వచ్చే కాల్స్ లో 99% అంత ముఖ్యమైనవి ఏమి ఉండవు ఐనా, మరీ ఇంపార్టెంట్ కాల్ అయినప్పటికీ మనం రోడ్డు దిగి మాట్లాడి మళ్లీ డ్రైవింగ్ చేయాలని మీ కోసం కోరుతున్నాం. సర్కస్లో చేసే ఫీట్లలా మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సంగీతాన్ని ఆస్వాదిస్తూ డ్రైవింగ్ చేయడం మీ ప్రాణాలకే ముప్పు గ్రహిస్తే మీకే మంచిది. హాలో హాలో అంటే నరకానికి చలో చలో అన్నట్లు ఏమైనా జరగవచ్చు ఫోను మాట్లాడుతున్న మీ ప్రయాణం ఎటువైపు, మీ గమ్యం ఎటు చేరుతుందో తెలియదు! సురక్షితంగా ఇంటికి వెళ్తారన్న గ్యారెంటీ లేదు. సెల్ఫోన్ డ్రైవింగ్ నిషిద్ధం, ఇకనుండి డ్రైవింగ్ చేస్తూ మొబైల్ మాట్లాడే వారి భరతం పడతామని శివశంకర్, ట్రాఫిక్ సిఐ,జవహర్ నగర్ హెచ్చరించారు. ఈ డ్రైవ్ కార్యక్రమంలో ఎస్సై జోజి,మా ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలు గ్రామం లో విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగిపోయిన విద్యుత్ అభివృద్ధి పనులు

**పిండిప్రోలు ఊర చెరువు లో నిలిచిపోయిన విద్యుత్ పనులు – రైతుల ఆవేదన**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు గ్రామంలోని ఊర చెరువు పరిసరాల్లో విద్యుత్ లైన్ పునరుద్ధరణ పనులు అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ అలసత్వంతో మధ్యలోనే నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 15నెలలుగా పనులు పూర్తికాకపోవడంతో ఆ పరిసర ప్రాంత రైతులు సాగునీరు, వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు, నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి కారణంగా ఊర చెరువులో నుండి సుమారుగా 10 పోలమందం లైను మార్చవలసిన ఉండగావిద్యుత్తు అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు.

**పిండిప్రోలు గ్రామంలో దిమ్మలు కట్టి వదిలేసిన వైనం.....**

ప్రజాపాలన ప్రణాళికలో భాగంగాగ్రామంలో విద్యుత్ విద్యుత్ మరమ్మతుల రీత్యా అభివృద్ధి పనులు చేయవలసి ఉండగా వాటిని దిమ్మలు కట్టి గాలికి వదిలేయడం, లైన్లు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

**పనులు ప్రారంభించారు ... పూర్తి చేసేది ఎన్నడు**

పనులు ప్రారంభించారు గానీ పూర్తి చేసే బాధ్యత ఎవరిదో అర్థం కావడం లేదు అని స్థానికులు అంటున్నారు.ఊర చెరువులో విద్యుత్ లైన్ పునరుద్ధరణ కోసం రైతులు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు దరఖాస్తులు ఇచ్చినా స్పందన లేకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రతి సారి "త్వరలో పనులు ప్రారంభిస్తాం" అనే మాటలతోనే కాలం గడుస్తోందని రైతులు మండిపడుతున్నారు.

**"దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడ్డట్టు......**

ప్రభుత్వం పనులకు ప్రభుత్వం నుండి అనుమతులు ఇచ్చినా కాంట్రాక్టర్, విద్యుత్ అధికారులనిర్లక్ష్యం వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడుతోంది" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పనితీరుపై అధికారులు పర్యవేక్షణ చేయకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

ఒకవైపు ప్రజల సమక్షంలో నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెప్పుకుంటుండగా, మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. విద్యుత్ శాఖలో సమన్వయం లేకపోవడం, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామీణ ప్రజలే నష్టపోతున్నారని స్థానికులు అంటున్నారు.పిండిప్రోలు గ్రామంలో నిలిచిపోయిన విద్యుత్ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, కాంట్రాక్టర్పై చర్యలు తీసుకుని పనులను తక్షణమే పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల సమస్యలను గుర్తించి విద్యుత్ శాఖ త్వరితగతిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## ఐకేపీ వివోఏల ఆవేదన.. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా సమ్మెబాట..

**మండల కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**ఖమ్మం, రాజముద్ర న్యూస్:** 20 ఏళ్లుగా గ్రామీణ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఐకేపీ వివోఏలు ఇప్పుడు తమ హక్కుల కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది గ్రామ దీపికల సమైక్య అధ్యక్షురాలు వేల్పుల సుశీల మండల ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ ఉమా అన్నారు. మే 19 న మంగళవారం నాడు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో వివో ఏల జేఏసీ ఆధ్వర్యంలో రెండు టేబుల్ సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్నటువంటి వివో ఏ లు సభ్యులు అందరూ ఏకమై 22వ తారీఖు నాడు జరపతలపెట్టిన సమ్మె పై సుదీర్ఘ చర్చలు జరిపి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు .ప్రభుత్వం మాపై చిన్న చూపు చూస్తుందని మా సమస్యల పరిష్కార కోసం ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందన లేదు అందుకే సమ్మె మార్గం ఎంచుకోవాల్సి వచ్చిందని, ప్రస్తుతం ప్రారంభమైన సమ్మెతో గ్రామీణ స్థాయిలో ఐకేపీ కార్యకాలం నిలిచిపోయే పరిస్థితి నెలకొంది అని, అయితే తమ పోరాటం న్యాయమైనదే అని విభయాలు స్పష్టం చేస్తున్నారు మా సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని వారు స్పష్టంగా చెబుతున్నారు.గ్రామాల్లో మహిళా సంఘాల బలోపేతం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వరకు ఎన్నో బాధ్యతలు నిర్వర్తించినా, తమ సేవలకు సరైన గుర్తింపు దక్కలేదని వివోఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైగా మహిళల శ్రమను గౌరవించాల్సిన ప్రభుత్వాలు వారిపై పని ఒత్తిడి పెంచుతూ కనీస భద్రత కల్పించకపోవడంపై విమర్శలు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామీణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న బీవో నిర్లక్ష్యం చేయడం సరైనదా అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. "గ్రామ అభివృద్ధికి మేమే వెన్నెముక... కానీ మా కష్టానికి విలువ ఎక్కడ?" అంటూ మహిళా కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తూ కుటుంబాలను పోషించడం కష్టమైందని వారు చెబుతున్నారు.

**వెట్టిచాకిరిలా మారిన ఉద్యోగం...**

రోజంతా గ్రామాల్లో తిరుగుతూ ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, కనీస హక్కులు కూడా లభించకపోవడం బాధాకరమని వివోఏలు పేర్కొంటున్నారు. పని మాత్రం పెరుగుతూనే ఉందిగానీ, వేతనాలు మరియు సౌకర్యాలు మాత్రం అదే స్థాయిలో ఉండిపోయాయని విమర్శిస్తున్నారు.

**మమ్మల్ని వీడని ప్రభుత్వం..**

**రోడ్డు ఎక్కిన మహిళా కార్మికులు..**


సమస్యలను ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతోనే సమ్మెబాట పట్టామని మహిళలు తెలిపారు. మండల కేంద్రాల్లో నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తూ తమ డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తున్నారు. "సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు" అని వివోఏల జేఏసీ స్పష్టం చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ భద్రత, గౌరవ వేతనం, గుర్తింపు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం పనిచేసిన మహిళలే ఈరోజు తమ హక్కుల కోసం రోడ్డెక్కడం సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. "గ్రామీణ అభివృద్ధి వెనక ఉన్న మహిళల బాధ ఎవరికి కనిపించదా?" అనే ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది.



# ధోనీ భవితవ్యంపై ఉత్కంఠ

## వచ్చే సీజన్‌లో ఆడటంపై సందేహాలు

**చెన్నై, మే 19:** భారత క్రికెట్ దిగ్గజం, చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ భవిష్యత్తుపై మరోసారి చర్చ మొదలైంది. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో ధోనీ ఇక ఆటకు పూర్తిగా వీడ్కోలు పలుకుతారా అనే సందేహాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. గాయం కారణంగా మొత్తం టోర్నీకి దూరమైన ధోనీ, ఇటీవల చెపాక్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ మ్యాచ్ సందర్భంగా మాత్రం జట్టుతో కలిసి కనిపించారు. అయితే మైదానంలో ఆటగాడిగా దిగకపోవడం అభిమానులను నిరాశకు గురి చేసింది. చెన్నై జట్టుకు ఇంకా ఒకే ఒక్క మ్యాచ్ మిగిలి ఉండగా, ప్లేఆఫ్స్ ఆశలు కూడా క్లిష్టంగా మారాయి. ఈ పరిస్థితుల్లో ధోనీ ఇకపై ఆటగాడిగా కొనసాగుతారా లేదా అన్న ప్రశ్న మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ధోనీ మాజీ సహచరుడు, మాజీ క్రికెటర్ సురేశ్ రైనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన రైనా.. తాను ధోనీతో వ్యక్తిగతంగా మాట్లాడిన విషయాలను వెల్లడించారు. "ఈ సీజన్‌లో గాయంతో ఆడలేదు కాబట్టి, వచ్చే ఏడాది అయినా తప్పకుండా ఆడాలని నేను ధోనీని కోరాను. అయితే శరీరం ఇప్పుడు పూర్తిగా సహకరించడం లేదని, గతంతో పోలిస్తే బలం కూడా తగ్గిందని ధోనీ చెప్పాడు" అని రైనా తెలిపారు. ధోనీ మాటలను బట్టి చూస్తే వచ్చే సీజన్‌లో కూడా అతడు ఆడే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక చెన్నై సూపర్ కింగ్స్ ప్రధాన కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా ధోనీ భవిష్యత్తుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. "ధోనీ భవిష్యత్తుపై తుది నిర్ణయం జట్టు యాజమాన్యమే తీసుకుంటుంది. ధోనీ గురించి బయట ఎంత చర్చ జరుగుతోందో మాకు తెలుసు. అయితే అతని అనుభవం యువ ఆటగాళ్లకు ఇప్పటికీ ఎంతో అవసరం. ఈ సీజన్‌లో అతను ఆడకపోయినా జట్టుపై అతని ప్రభావం చాలా ఎక్కువగా ఉంది" అని పేర్కొన్నారు. అలాగే జట్టులో ఇప్పటికే పలు మార్పులు చేశామని, కొత్త ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చామని ఫ్లెమింగ్ తెలిపారు. కేవలం ఫలితాల ఆధారంగా మాత్రమే జట్టును అంచనా వేయడం సరైంది కాదన్నారు. ధోనీ పాత్రపై తుది నిర్ణయం యాజమాన్యం తీసుకుంటుందని మరోసారి స్పష్టం చేశారు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరిగా నిలిచిన మహేంద్ర సింగ్ ధోనీ, చెన్నై జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించారు. అలాంటి ఆటగాడు మళ్లీ మైదానంలో కనిపిస్తాడా లేదా అన్న ఉత్కంఠ ఇప్పుడు అభిమానుల్లో మరింత పెరిగింది.




# కెప్టెన్‌గా కమిన్స్ సరికొత్త రికార్డు

**హైదరాబాద్, మే 19 :** సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అరుదైన ఘనత సాధించాడు. కెప్టెన్‌గా వ్యవహరిస్తూనే అత్యధిక వికెట్లు పడగొట్టిన పేస్ బౌలర్‌గా కొత్త రికార్డు సృష్టించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన కమిన్స్, ఇప్పటివరకు హార్దిక్ పాండ్యా పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు. ఈ ప్రదర్శనతో కమిన్స్‌పై క్రికెట్ వర్గాలు ప్రశంసలు కురిపిస్తున్నాయి. ఈ మ్యాచ్ కమిన్స్‌కు మరో కారణంతో కూడా ప్రత్యేకంగా నిలిచింది. టీ20 క్రికెట్‌లో తన 200 వికెట్ల మైలురాయిని చేరుకున్నాడు. అదే సమయంలో కమిన్స్ నాయకత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు చెన్నైపై ఘన విజయం సాధించి ప్లేఆఫ్స్‌లో అధికారికంగా చోటు దక్కించుకుంది. బౌలింగ్‌తో పాటు నాయకత్వంలోనూ కమిన్స్ కీలక పాత్ర పోషించాడని అభిమానులు అభినందిస్తున్నారు. ఐపీఎల్ కెప్టెన్లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే పేస్ బౌలర్ల విభాగంలో మాత్రం ప్యాట్ కమిన్స్ ఇప్పుడు నంబర్‌వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా రెండో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కమిన్స్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. జట్టును సమర్థంగా నడిపిస్తూ బంతితోనూ అద్భుత ప్రదర్శనలు ఇస్తుండటంతో అతని కెప్టెన్సీపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# రాజస్థాన్ సూపర్ విక్టరీ!



## లక్నో సూపర్ జెయింట్స్‌పై 7 వికెట్ల తేడాతో అద్భుత విజయం

## పాయింట్ల పట్టికలో 14 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరిక

ఐపీఎల్ టోర్నీలో రాజస్థాన్ రాయల్స్ అదరగొట్టింది. మంగళవారం జైపూర్ లోని సవాయి మాన్ సింగ్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠ పోరులో లక్నో సూపర్ జెయింట్స్ పై 7 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. భారీ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించిన రాజస్థాన్ జట్టు ఈ గెలుపుతో ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకింది.

**జైపూర్:** సవాయి మాన్ సింగ్ స్టేడియం వేదికగా మంగళవారం 2026 మే 19 న జరిగిన మ్యాచ్ లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ కు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్నో బ్యాటర్లలో మిచెల్ మార్ష్ 57 బంతుల్లో 96 పరుగులు చేసి తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. జోష్ ఇంగ్లిస్ 29 బంతుల్లో 60 పరుగులు, రిషబ్ పంత్ 23 బంతుల్లో 35 పరుగులతో రాణించి జట్టుకు భారీ స్కోరు అందించారు. రాజస్థాన్ బౌలర్లలో యశ్ పుంజా 4 ఓవర్లలో 35 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. జోఫ్రా ఆర్చర్ 4 ఓవర్లలో 39 పరుగులిచ్చి ఒక వికెట్ తీయగా దసున్ షనక ఒక ఓవర్ వేసి 10 పరుగులిచ్చాడు.

### కదంతొక్కిన వైభవ్, జురెల్..

221 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ కు బ్యాటర్లు అద్భుతమైన శుభారంభం అందించారు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 93 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. సెంచరీకి చేరువలో అవుటైన వైభవ్ జట్టు విజయానికి గట్టి పునాది వేశాడు. అతనికి తోడుగా ధ్రువ్ జురెల్ 38 బంతుల్లో 53 పరుగులతో అజేయంగా నిలవగా యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి సత్తా చాటాడు. దీంతో రాజస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 225 పరుగులు చేసి ఘన విజయం సొంతం చేసుకుంది. మరో 5 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా లక్ష్యాన్ని చేరుకుంది. లక్నో బౌలర్లలో మోసిన్ ఖాన్ 4 ఓవర్లలో 31 పరుగులిచ్చి ఒక వికెట్, ఆకాశ్ సింగ్ 3 ఓవర్లలో 54 పరుగులిచ్చి ఒక వికెట్ తీశారు. షాబాజ్ అహ్మద్ ఒక బంతి వేసి 6 పరుగులు ఇచ్చుకున్నాడు.



### సజీవంగా ప్లే ఆఫ్స్ ఆశలు..

ఈ అద్భుత విజయంతో రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ రేసులో తన ఆశలను సజీవంగా ఉంచుకుంది. పాయింట్ల పట్టికలో 13 మ్యాచ్ లు ఆడిన రాజస్థాన్ 14 పాయింట్లు సాధించి నాలుగో స్థానానికి చేరుకుంది. తదుపరి మ్యాచ్ లోనూ విజయం సాధిస్తే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖాయం చేసుకునే అవకాశం ఉంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఆ జట్టు 13 మ్యాచ్ లు ఆడి కేవలం 4 విజయాలు, 9 ఓటములతో 8 పాయింట్లు మాత్రమే సాధించి పదో స్థానానికి పరిమితమైంది.



# జట్లను ముంచేసిన నలుగురు కెప్టెన్లు

**హైదరాబాద్, మే 19:** ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో కొన్ని జట్లు కెప్టెన్ల వైఫల్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. భారీ అంచనాలతో సారథ్య బాధ్యతలు చేపట్టిన కొందరు ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్, వ్యూహాల్లో విఫలమవడంతో జట్ల ప్లేఆఫ్స్ ఆశలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, ముంబై ఇండియన్స్ జట్లు తమ కెప్టెన్ల పేలవ ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్నాయి. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టు రిషభ్ పంత్‌పై భారీగా పెట్టుబడి పెట్టి సారథ్య బాధ్యతలు అప్పగించింది. అయితే ఈ సీజన్‌లో అతడు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో పరుగులు చేయడంలో విఫలమవడమే కాకుండా, మైదానంలో తీసుకున్న నిర్ణయాలు కూడా జట్టుకు నష్టమే చేశాయి. బ్యాటింగ్ క్రమంలో చేసిన మార్పులు, బౌలర్ల వినియోగంలో తీసుకున్న తప్పుడు నిర్ణయాలు జట్టు ప్రదర్శనపై తీవ్ర ప్రభావం చూపించాయి. దీంతో లఖ్‌నవూ ప్లేఆఫ్స్ రేసు నుంచి తొలిగా నిష్క్రమించిన జట్టుగా నిలిచింది. ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాయకత్వం వహిస్తున్న అక్షర్ పటేల్ పరిస్థితి కూడా ఇలాగే మారింది. బ్యాటర్‌గా విఫలమైన అక్షర్, కెప్టెన్‌గా కూడా సరైన ప్రభావం చూపలేకపోయాడు. బౌలింగ్‌లో తనను తాను తక్కువగా వినియోగించుకోవడం, ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను సరైన సమయంలో ఉపయోగించకపోవడం జట్టుకు నష్టంగా మారింది. కీలక మ్యాచుల్లో ఒత్తిడిని ఎదుర్కోలేక ఢిల్లీ వరుస పరాజయాలు చవిచూసింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు అనుభవజ్ఞుడైన



అజింక్య రహానే సారథ్యం వహిస్తున్నప్పటికీ, అతడి నెమ్మదైన బ్యాటింగ్ జట్టుపై ఒత్తిడిని పెంచింది. ఆధునిక టీ20 శైలికి తగ్గట్టుగా వేగంగా ఆడలేకపోవడం కేకేఆర్‌కు పెద్ద సమస్యగా మారింది. పవర్‌ప్లేలో వేగంగా పరుగులు చేయలేకపోవడంతో మధ్య ఓవర్లలో జట్టు ఒత్తిడికి గురైంది. రహానే ఫామ్‌పై అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా సారథ్యం వహించినా, ఈ సీజన్‌లో అతడు పూర్తిగా నిరాశపరిచాడు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ప్రభావం చూపలేకపోయాడు. సీనియర్ ఆటగాళ్ల వైఫల్యం కూడా జట్టును దెబ్బతీసింది. జట్టులో అంతర్గత విభేదాలు ఉన్నాయనే ప్రచారం కూడా జరుగుతోంది. వరుస ఓటములతో ముంబై ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకోవడంతో హార్దిక్ నాయకత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 'సుధీర్ జోకర్' ఫస్ట్‌లుక్ విడుదల

**హైదరాబాద్, మే 19 :**బుల్లితెరపై తన ప్రత్యేకమైన కామెడీ టైమింగ్‌తో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు హీరోగా వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. టెలివిజన్ కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన, ప్రస్తుతం వెండితెరపై కూడా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా ఆయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'సుధీర్ జోకర్' ఇప్పుడు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సోమవారం సుడిగాలి సుధీర్ పుట్టినరోజు సందర్భంగా చిత్రబృందం ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో సుడిగాలి సుధీర్ చేతిలో ప్లేయింగ్ కార్డ్స్ పట్టుకుని స్టైలిష్‌గా కనిపిస్తున్నాడు. పోస్టర్‌ను బట్టి చూస్తే సినిమాలో ఆయన పాత్ర చాలా విభిన్నంగా, మిస్టరీతో కూడుకున్నదిగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ పోస్టర్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ రియాలిటీ కార్యక్రమం ద్వారా గుర్తింపు తెచ్చుకున్న అయేషా ఈ సినిమాలో కథానాయికగా పరిచయం అవుతోంది. ఈ చిత్రంతో ఆమె వెండితెరకు అడుగుపెడుతుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. సినిమా గురించి చిత్రబృందం మాట్లాడుతూ.. ఇది సాధారణ కథ కాదు, పూర్తిగా మైండ్ గేమ్ ప్రధానంగా సాగే వినోదాత్మక చిత్రం అని వెల్లడించింది. కథలో అనేక ట్విస్టులు, సస్పెన్స్ అంశాలు ఉంటాయని, ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠకు గురిచేసేలా కథనం సాగుతుందని తెలిపింది. ముఖ్యంగా సుడిగాలి సుధీర్ పాత్ర ఇప్పటివరకు ఆయన చేసిన పాత్రలకంటే పూర్తి భిన్నంగా ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు ఎక్కువగా కామెడీ, వినోదాత్మక షోలతో గుర్తింపు పొందిన సుధీర్ ఈ సినిమాలో నటన పరంగా కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు సమాచారం. మాస్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాల కలయికతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. సుధీర్ అభిమానులు కూడా ఈ సినిమాపై మంచి అంచనాలు పెట్టుకున్నారు. ఈ సి ని వ రా లో సీనియర్ నటి అభిరామి కోలక



పాత్రలో నటిస్తుండగా, ప్రముఖ నటులు మురళీశర్మ, అజయ్‌ఘోష్, రమేష్ ఇందిరా తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు. అనుభవజ్ఞులైన నటీనటులు ఉండటంతో సినిమా కథ మరింత బలంగా ఉండబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాంకేతిక విభాగం విషయానికి వస్తే.. అహ్మద్ షరీఫ్ ఛాయాగ్రహణం అందిస్తున్నారు. సంగీత దర్శకుడు లియోన్ జేమ్స్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరు-స్తున్నారు. గ్రామీణ, మాస్, థ్రిల్లింగ్ అంశాలకు తగ్గట్టుగా నేపథ్య సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్రబృందం చెబుతోంది. ప్రొడక్షన్ డిజైనర్‌గా విఠల్ కోసనం పని చేస్తున్నారు. ఇక 'సుధీర్ పే.

టైటిల్‌ను బట్టి చూస్తే ఇందులో వినోదంతో పాటు మానసిక ఆటలు, మోసాలు, ఊహించని మలుపులు ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, విడుదల తేదీ వంటి వివరాలను ప్రకటించనున్నట్లు చిత్రబృందం తెలిపింది.



# నేడు ఎన్టీఆర్ బర్త్‌డే

## అర్ధరాత్రికి డ్రాగన్ గ్లింప్స్ విడుదల

యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా చిత్రం నుంచి ఎట్టకేలకు ఒక భారీ అప్‌డేట్ వచ్చేసింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 పురస్కరించుకుని, మేకర్స్ అభిమానుల కోసం ఒక అద్భుతమైన సర్ప్రైజ్ ప్లాన్ చేశారు. ఈ రోజు అర్ధరాత్రి సరిగ్గా 11:52 గంటలకి ఈ చిత్రం యొక్క ఫస్ట్ గ్లింప్స్ డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌తో పాటు, ఎంపిక చేసిన థియేటర్లలో భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో గట్టి టాక్ వినిపిస్తోంది. సెన్సార్ బోర్డ్ వెబ్‌సైట్‌లో కూడా 'గ్లింప్స్ ఆఫ్ డ్రాగన్' పేరుతో సర్టిఫికేట్ పొందినట్లు సమాచారం రావడంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. ఈ రాత్రి గ్లింప్స్ ద్వారా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. సాధారణంగా వచ్చే టీజర్లు లేదా గ్లింప్స్‌లు ఒకటి లేదా రెండు నిమిషాలు మాత్రమే ఉంటాయి. కానీ, ప్రశాంత్ నీల్ ఈసారి భిన్నంగా ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల రన్ టైమ్‌తో ఈ గ్లింప్స్‌ను కట్ చేసినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క కథా నేపథ్యాన్ని, ఆ ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయడం కోసమే ఇంత సుదీర్ఘమైన విజువల్స్‌ను ప్లాన్ చేశారట. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ హై బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. 'కేజీఎఫ్', 'సలార్' చిత్రాలకు ఊపిరి పోసిన రవి బస్రూర్ ఈ చిత్రానికి సరీ తాన్ని అందిస్తున్నారు. ఈ క్రేజీ పాన్-ఇండియా విజువల్ వండర్ జూన్ 11, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.





# రష్మిక కామెంట్స్‌తో 'కాక్‌టెయిల్ 2'పై అంచనాలు పెరిగిపోయాయ్!

**ముంబై, మే 19 :** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీబిజీగా గడుపుతోంది. ఒకవైపు పాన్ ఇండియా సినిమాలతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న ఈ నేషనల్ క్రష్.. ఇప్పుడు హిందీ చిత్ర పరిశ్రమలో కూడా తనదైన ముద్ర వేయడానికి సిద్ధమవుతోంది. తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్ కృతి సనన్‌లతో కలిసి నటిస్తున్న 'కాక్‌టెయిల్ 2' సినిమా ప్రమోషన్స్‌లో ఆమె ఫుల్ బిజీగా ఉంది. ఈ చిత్రం జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుండటంతో మేకర్స్ ఇప్పటికే ప్రచార కార్యక్రమాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా తాజాగా ముంబైలో చిత్రబృందం ఓ గ్రాండ్ మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రష్మిక చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా మాట్లాడిన రష్మిక.. 'కాక్‌టెయిల్ 2' సాధారణ ప్రేమకథ కాదని, ప్రేక్షకుల ఊహలకు అందని విధంగా ఈ సినిమా ఉంటుందని తెలిపింది. "ఈ సినిమా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇందులో భావోద్వేగాలు, ప్రేమ, రిలేషన్‌షిప్స్ అన్నీ కొత్త కోణంలో చూపించాం. ప్రేక్షకులు ఈ ప్రేమకథను ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు" అంటూ చెప్పుకొచ్చింది. అలాగే తన సహనటి కృతి సనన్ గురించి మాట్లాడుతూ.. "కృతి మామూలుగానే చాలా హాట్. కానీ ఈ సినిమాలో ఆమె మరింత అందంగా కనిపిస్తుంది. స్క్రీన్‌పై ఆమె ప్రెజెన్స్ అద్భుతంగా ఉంటుంది" అంటూ ప్రశంసలు కురిపించింది. ఇదే సమయంలో హీరో షాహిద్ కపూర్‌తో తన కెమిస్ట్రీ గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "షాహిద్‌తో మా ఇద్దరి కెమిస్ట్రీ ఓ రేంజ్‌లో ఉంటుంది. ఇప్పటివరకు ట్రైలర్, టీజర్‌లలో మీరు చూసింది చాలా తక్కువ మాత్రమే. అసలు సర్ప్రైజ్‌లు ఇంకా ముందున్నాయి. వాటికోసం మీతోపాటు నేనూ ఎంతో ఎగ్జైటింగ్‌గా ఎదురుచూస్తున్నా" అంటూ అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచింది. ఇక 'కాక్‌టెయిల్ 2' సినిమా విషయానికొస్తే.. ఇది ఒక త్రిముఖ ప్రేమకథగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. ప్రేమ, స్నేహం, భావోద్వేగాల మధ్య జరిగే సంక్లిష్టమైన సంబంధాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు సమాచారం. బాలీవుడ్‌లో విభిన్నమైన సినిమాలను తెరకెక్కించే దర్శకుడు హోమీ అదజానియా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో విడుదలైన 'కాక్‌టెయిల్' సినిమా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే ఫ్రాంచైజీలో వస్తున్న 'కాక్‌టెయిల్ 2'పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ వంటి స్టార్ కాస్టింగ్ ఈ సినిమాపై హైప్‌ను మరింత పెంచుతోంది. ఇటీవల బాలీవుడ్‌లో కూడా రష్మికకు మంచి డిమాండ్ పెరిగింది. ఇప్పటికే పలు భారీ హిందీ ప్రాజెక్టుల్లో నటిస్తున్న ఆమె.. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ తన మార్కెట్‌ను వేగంగా విస్తరిస్తోంది. 'కాక్‌టెయిల్ 2' విజయవంతమైతే రష్మిక బాలీవుడ్ కెరీర్‌కు ఇది మరింత బూస్ట్ ఇవ్వొచ్చని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed, Published and Owned by RAVU RAJITHA, Printed at KAKATHIYA PRINTERS, LN Colony, Uppal IDA, Uppal. Editor: RAVU NAGI REDDY. RAJAMUDRA PUBLICATIONS, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, RNI NO : TELTEL/2024/86684, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com